మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

మాజీ ప్రధాని, పద్మ విభూషణ్ మన్మోహన్ సింగ్ మృతికి కాంగ్రెస్ పార్టీ ఇందిరా భవన్ లో ఘనంగా నివాళు లర్పించింది. డి సీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ [illegible] నిరాడం బరుడు, ఆర్థికవేత్త సంక్షోభ సమయంలో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోయేందుకు అహర్నిశలు కృషి చేసిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్ అని ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ గుర్తు చేశారు.కార్యక్రమంలో ముఖ్య నాయకులు మోహన్ రెడ్డి, అల్లాఉద్దీన్, మల్లికార్జున్ రెడ్డి, లీగల్ సెల్ సుధీర్, యూత్ కాంగ్రెస్ గణేష్, సుజాత సేవాదళ్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇఎస్ఐ ఆస్పత్రికి ముందడుగు..!

- నెల్లూరులో స్థల పరిశీలన
- ఎంపి వేమిరెడ్డి ప్రత్యేక చొరవ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇఎస్ఐ ప్రాజెక్టును నెల్లూరుకు తీసుకొచ్చే ందుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల నెల్లూరులో ఇఎస్ఐ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ఢిల్లీలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పెద్దల ఆదేశాలతో శుక్రవారం విజయవాడ నుంచి ఇఎస్ఐసి రీజినల్ డైరెక్టర్ ఎ. వేణుగోపాల్, డాక్టర్ ప్రదీప్, దత్తాత్రేయ, రవికుమార్, కర్తార్ సింగ్ లక్కీ, లీలా కుమారిలతో కూడిన ఇఎస్ఐ ప్రతినిధి బృందం నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు ఇఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో ఉన్న 2.18 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ ఇఎస్ డిస్పెన్సరీ నడుస్తోంది. భవనాలు శిథిలమై పో వడం, కనీసం వసతులు లేకపో వడం, అనేక ఇబ్బందు లున్నాయి. కార్మికులు ఇక్కడకు రావాలంటేనే భయపడి పోతున్నారు. నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోన్న సమయంలో కార్మిక కుటుంబాలు అవసరమైన ఇఎస్ఐసి ఆసుపత్రి నడక సరిగా లేదు. అధునాతన సదుపా యాలతో ఇక్కడ ఆస్పత్రి ఏర్పాటు అవసరం ఉంది. సుమారు 25 లక్షలు

ఇఎస్ఐ ప్రతినిధి బృందం

జనాభా ఉన్న జిల్లాలో మంచి ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు జరగాల్సి ఉంది. నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్‌మాండవీయ , ఇఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్‌కుమార్ సింగ్ ను కలిసి నెల్లూరు హెడ్‌క్వార్టర్‌లో 100 పడకల ఇఎస్ఐసి హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నెల్లూరుకు కేటాయించిన హాస్పిటల్‌ను విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ వారు.. స్థల సమస్య అన్న కారణంతో మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని మంత్రికి విన్నవించారు. దానిపై పరిశీలించి నెల్లూరులోని ఇఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో అందుబాటులో ఉన్న 2.18 ఎకరాల్లో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. దాంతో ఎంపి వేమిరెడ్డి విజ్ఞప్తి మేరకు అన్ని అంశాలను పరిశీలించేందుకు ఇఎస్ఐసి బృందం వారు శుక్రవారం పరిశీలన చేశారు. సదరు నివేదికను రెండు మూడు రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. దాంతో జిల్లాలో 100 పడకల ఇఎస్ఐసి హాస్పిటల్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. హాస్పిటల్ ఏర్పడితే అసంఘటిత కార్మికులకు మెరుగైన వైద్యం అందు బాటు లోకి వచ్చినట్లవు తుంది.ఎన్నో ఏళ్ల నుంచి శిథిలావస్థలోని ఆస్పత్రి స్థానంలో కొత్త హంగులతో, అధు నాతన సదుపాయాలతో ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం జరిగితే కార్మిక కుటుం బాలకు ఎంతో ఉపయోగంగా ఉం టుంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరింత చొరవ తీసుకుంటే నెల్లూరుకు ఆసుపత్రి సేవలు రానున్నాయి..

కార్మిక కుటుంబాలకు ఉపయోగం -

వేమిరెడ్డి

ఇఎస్ఐసి ఆస్పత్రి నెల్లూరు నగరానికి

మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి

తీసుకురావడానికి కృషిచేస్తున్నామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు ఉమ్మడి జిల్లాలో మంచి వసతులు లేకుండా ఉన్నాయని, పొదలకూరు రోడ్డులో ఖరీదైన ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ అందులో భవనాలు శిథిలావస్థకు చేరాయని తెలిపారు. నెల్లూరు జిల్లాలో అనేక భారీ పరిశ్రమలు రానున్నాయి వేళ, సెజ్లు, పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు పనిచేస్తు న్నారని, వారి కుటుంబం ఇఎస్ఐ నెల నెల చెల్లిస్తున్నా అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందడం లేదన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని, ప్రత్యేక బృందం పరిశీలిం చిందన్నారు. మళ్లీ కేంద్ర మంత్రిని కలిసి ఇఎస్ఐసి నెల్లూరు తీసుకు రావడానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

వస్తువులు అందజేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రానికి వస్తువులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని భాజిపాలెం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అవసరమైన ఆట బొమ్మలతో పాటు 19 రకాల వస్తువులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ ఇండియా సిఆర్ఎస్ యాక్టివిటీస్ ఆఫ్ గ్రేడింగ్ అంగన్వాడీ సెంటర్స్ అమరావతి సర్కిల్ ఎపి ఇంప్లిమెంటెడ్ బై మిత్ర హోల్స్ సొసైటీ చైర్మన్ లక్ష్మి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్నారి భవిష్యత్తుకు అడుగు ముందుగా అంగన్వాడీ కేంద్రం ద్వారా మొదలవుతుందని తెలిపారు. ఆటువంటి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉద్దేశంతో వారికి అవసరమైన పరికరాలను అందజేస్తున్నామని తెలిపారు. దాతలు ఇచ్చిన ప్రతి ఒక్క వస్తువును అంగన్వాడీ కార్యకర్తలు వినియోగించుకొని చిన్నారుల భవిష్యత్తు ముందుకు తీసుకుని పోవాలని కోరారు. మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, అంగన్వాడీ కార్యకర్త రహమతున్నీసా, హెల్పర్ కరిమున్నీసా పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి:వైసిపి

ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: పెరిగిన విద్యుత్ ఛార్జీలు ప్రజలకు పెను భారంగా మారాయని, వాటిని తక్షణమే వాటిని ఉపసంహరించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నగరంలో వైసిపి నిరసన కార్యక్రమం చేపట్టింది. శుక్రవారం వైసిపి ఎంఎల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు ప్రాంతంలోని మహేశ్వరీ పరమేశ్వరి కళ్యాణ మండపం నుంచి నిర్వహించిన ఈ నిరసన ప్రదర్శనలో వైసిపి శ్రేణులు, ప్రజలు నల్ల దుస్తులు ధరించి ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులకు వ్యతిరేకంగా చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ నిరసన ప్రదర్శన మినీ బైపాస్ రోడ్డులోని పూలే బొమ్మ మీదుగా మిలీనియం సబ్ స్టేషన్ వరకు నిర్వహిం చారు. . అనంతరం మిలీనియం సబ్ స్టేషన్ వద్దకు చేరుకొని మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ అంటూ అబద్ధపు హామీలను గుప్పించి, ప్రజలను మోసం చేసి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడని మండి పడ్డారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రెండు సార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచిన ఘనత దక్కుతుందన్నారు. టిడిపి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యుత్ ఛార్జీల పెంపు పేరుతో దాదాపుగా 15 వేల కోట్ల రూపాయలు భారం ప్రజలపై మోపిందన్నారు. చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధాలే చెప్పగలరని.. మరోసారి నిరూపించు కున్నారని అన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ప్రజలు సతమతమవుతున్నారని.. తక్షణమే ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి,వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుసేని,మాజీ ఎఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర రెడ్డి, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కందుకూరులో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు

ఎపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ట్రంకు రోడ్డు,పామూరు రోడ్డు సర్కిల్, విప్పిగుంట రోడ్ లోని డిఇ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.విద్యుత్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రజల పైన కూటమి ప్రభుత్వం వేసిన భారాన్ని రూ 15,485 కోట్ల తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్తును కొనసాగించాలని కోరారు. అధికారంలోకి వచ్చేందుకు నోటికి వచ్చినట్లు హామీలను గుప్పించిన చంద్రబాబు నాయుడు వాటిని అమలు చేయలేక ప్రజలు పైన అనేక విధాలుగా భారాలను మోపుతున్నారన్నారు. అందులో భాగంగానే విద్యుత్తు ఛార్జీలను అమాంతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళు లర్పించి డిఇ విద్యుత్ కార్యాలయానికి చేరుకొని వినతి పత్రం సమర్పించారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు తోకల కొండయ్య, ముప్పవరపు కిషోర్, గణేశం గంగిరెడ్డి, షేక్ రఫీ, పులి రమేష్,రావులకొల్లు బ్రహ్మానందం, కంచరాజు సాంబశివరాజు, తదితరులు పాల్గొన్నారు.

పిఎంపిల సేవలు గొప్పవి

ప్రజాశక్తి-నెల్లూరు:అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్య పరిరక్షణకు కావలసిన సమాచారం, సహాయ సహకారాలు అందిస్తుంది పిఎంపిలే అని నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ అన్నారు. శుక్రవారం, దేవిశెట్టి స్వాములు రాజేశ్వరి కళ్యాణ మండపంలో 62 వ పిఎంపి డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో, మారుమూల ప్రాంతాల్లో ప్రతిచోట ప్రజలకు సేవలు అందిస్తుంది. పిఎంపి లేనని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల జీవన శైలిలో పీఎంపీలు పూర్తిగా భాగస్వామ్యా లన్నారు. కుటుంబ వ్యవస్థలో భాగమయ్యారని పేర్కొ న్నారు. వారు లేని వైద్యాన్ని ఊహిం చలే మన్నారు. ఆర్థిక ప్రయోజనాలు లెక్కచేయకుండా ప్రజల్ని కాపాడమే ధ్యేయంగ పిఎంపీలు పని చేస్తున్నారని ప్రశంసించారు. ఏజిఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ గల వైద్య సేవలతోపాటు ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణ కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొని అందరికీ ఆదర్శ మవుతున్నారు. .ఈ సందర్భంగా 70 సంవత్సరాలు దాటిన పిఎంపిలను మున్సిపల్ కమిషనర్, నెల్లూరు రూరల్ డిఎస్పి, ఏజిఎం భాస్కర్ రెడ్డి ఘనంగా సత్కరిం చారు. పీఎంపీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, చిట్లూరి వీరయ్య, నంద్యాల మాలిని, అనుమల జయప్రకాష్, రమాదేవి, సత్తారు, రసూలు, డాక్టర్లు రవి కుమార్, అశ్విని కుమార్, వెంకట తరుణ్, శ్వేత, వైష్ణవి, ప్రేమ్ దీప్, వాసుమతి, అజయ్ కుమార్, గోకుల్ కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ సూర్యతేజ

20.6కి చేరిన నీటిమట్టం

ప్రజాశక్తి-లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 20.6 అడుగులకు చేరింది. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్ట్ లోనికి నీరు వచ్చి చేరడంతో నీటిమట్టం పెరిగిందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.నీటి ప్రవాహం పెరిగి 21 అడుగులకు చేరితే గేట్లు ఎత్తి నీటిని మన్నేరుకు విడుదల చేస్తామని తెలిపారు.

వేధింపులకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: న్యాయ విద్యను అభ్యసించి సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన ఓ విద్యార్థి , తోటి విద్యార్థుల పట్ల అసహ్యంగా ప్రవర్తిస్తూ, బెదిరింపు చర్యలకు పాల్పడటం సరికాదని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని వి.ఆర్ న్యాయ కళాశాలలో విద్యార్థుల మధ్య జరుగుతున్న ఘర్షణలు సరైనది కాదన్నారు.వి.ఆర్ న్యాయ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న లెక్కల రాజశేఖర్ అనే విద్యార్థి తాను బిజెపి సంబంధించినటువంటి వ్యక్తినని , తనకు రాజకీయ పలుకుబడి ఉందని మిగతా విద్యార్థులను వేధిస్తున్నారన్నారు. తన తోటి మహిళా విద్యార్థులను ఏడిపిస్తూ ఫోన్ నెంబర్లు ఇవ్వమని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారంపై కాలేజ్ ప్రిన్సిపల్ కు ఒక విద్యార్థిని ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో రాజశేఖర్ , విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేస్తూ,తరచుగా ఇబ్బంది పెడుతున్నారన్నారు.ఈ క్రమంలో గురువారం రోజున బాధిత విద్యార్థిని కుటుంబ సభ్యులు, కాలేజీలోనే లెక్కల రాజశేఖర్ కు దేహశుద్ధి చేశారన్నారు. ఇప్పటికైన ఈ వ్యవహారంపై జాయింట్ కలెక్టర్ , కాలేజీ ప్రిన్సిపాల్ స్పందించి విద్యార్థినిల పట్ల దాడులు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వాస్తవానికి లా కాలేజ్ లోకి డెకాయిట్స్‌ట్లు,రౌడీషీటర్లు ను తీసుకొచ్చి, విద్యార్థులను భయ భ్రాంతులకు గురి చేయడం అత్యంత హేయమైన చర్యఅని అన్నారు. విద్యార్థులను పలసార్లు ఇబ్బంది పెట్టినటువంటి రాజశేఖర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, మరొకసారి ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాల్సిందిగా, విఆర్ విద్యా సంస్థల స్పెషల్ ఆఫీసర్ అయిన జాయింట్ కలెక్టర్, కాలేజ్ ప్రిన్సిపల్ ను కోరుతున్నామన్నారు. అధికారులు స్పందించని పక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

రాళ్లపాడుకు ఎన్ని గేట్లు ఉన్నాయో తెలుసా..

ప్రజాశక్తి-కందుకూరు

గత పాలకులు రాళ్లపాడు నిర్వహణ పట్టించుకోలేదని కందుకూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు ధ్వజమెత్తారు.శుక్రవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాళ్లపాడు ప్రాజెక్టు కేటాయించిన నిధులు ఎవరు జేబులోకి వెళ్లాయో చెప్పాలన్నారు.రాళ్లపాడు ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేది ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మతుల్లో సాంకేతిక కారణాలు జరిగితే వాటిని మరోరకంగా మాట్లాడటం తగదని మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గురించి అన్నారు.ప్రాజెక్టు వద్ద జరుగుతున్న గేటు మరమ్మతు పనులు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీక్షిస్తున్నారు. అధికారులతో మాట్లాడుతూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ వీలైనంత త్వరగా పూర్తిస్థాయిలో నీరు కుడికాలువ ద్వారా నీరు రైతుల పంట పొలాలకు అందించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడిన మాటలు తగదన్నారు. మీ మాట తీరు నడవిక మారాలని, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. వాస్తవాలు బయటపెడతాం, ప్రజల ముందు మిమ్మల్ని దోషులుగా నిలబెడతామని తెలిపారు.

ముచ్చు శ్రీనివాసులు

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు కు చెందిన వైసీపీ కార్యకర్త పియ్యల బ్రహ్మయ్య గుండెపోటుతో ఎస్‌సి కాలనీకి చెందిన గద్దె లక్ష్మమ్మ కావలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ రెండు కుటుంబాల వారిని మాజీ ఎంఎల్ఎ బుర్ర మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. వీరి కుటుంబాల వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

చెరువు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-లింగసముద్రం: పెద్దపవని సాగునీటి చెరువు చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన అందరికీ రుణపడి ఉంటానని పెద్దపవని నూతన సాగునీటి సంఘం చైర్మన్ మల్లిశెట్టి నాగేశ్వరరావు చెప్పారు. మండలంలో జనసేన పార్టీ తరపున పెద్దపవని సాగునీటి సొసైటీ చైర్మన్ గా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తనపై నమ్మకం ఉంచి సాగునీటి సంఘం చైర్మన్ పదవి వచ్చేలా సహకరించిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు, కూటమి పార్టీల నాయకులకు, జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆక్రమణకు గురైన చెరువు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాన న్నారు. చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించేలా పనిచేస్తానని వివరించారు. చెరువుల నుంచి అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ అదుపు చేసి గ్రామంలో అవసరమైన వారికి మాత్రమే అనుమతులు ఇచ్చేలా చూస్తామన్నారు.పెద్దల సహకారంతో పెద్దపవని చెరువుకి లిఫ్ట్ ద్వారా నీటిని తరలించే ఆలోచన పై దృష్టి పెట్టి అందరి సహకారంతో నెరవేర్చుకునేలా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ఎంతోమంది రైతులు చెరువు ఆధారంగా పొలాలను సాగు చేసుకోవడం జరుగుతుందని, చెరువు పూర్తిస్థాయిలో నిండకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.కొన్ని సంవత్సరాలు నుండి చెరువు క్రమేపి ఆక్రమణ గురవుతుందని, పూర్తి విస్తీర్ణాన్ని సర్వే చేయించి చెరువు భూమిని ఆక్రమణ గురి కాకుండా అందుకు అవసరమైన చర్యలను అధికారులు సహకారంతో తీసుకుంటామని పేర్కొన్నారు. చెరువు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన పెద్దపవని చెరువుకు చైర్మన్ గా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు.

మల్లిశెట్టి నాగేశ్వరరావు

"స్మార్ట్ స్ట్రీట్ బజార్" ప్రాజెక్టు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా,పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్.పొంగూరు.నారాయణ గారు వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో ప్రాజెక్టుపై సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విద్యుత్ సంబంధిత పనులు అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు విభాగం ఆధ్వర్యంలో నిర్మాణ సామాగ్రి పర్యవేక్షణ, దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, కంటైనర్లు దెబ్బ తినకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం ఎస్.ఇ రామ్మోహన్ రావు, ఈ.ఈ రహంతు జానీ, డిఇ రఘురాం, విద్యుత్ శాఖ ఈ.ఈ, డి.ఈ లు, పోలీసు విభాగం, మెప్మా విభాగం, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మృతి తీరనిలోటు

వేమిరెడ్డి దంపతులు సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిది

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి తీరనిలోటని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సంతాపం తెలిపారు. మహోన్నత వ్యక్తి, ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశానికి దిక్సూచీగా నిలిచారన్నారు. సంస్క రణలు తెచ్చి, ప్రజలు ఆభ్యుదయానికి కృషిచేశా రన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఆధార్, ఉపాధి హామీ పథకం, ఆర్‌టిఐ వంటి అనేక చట్టాలు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన మృతి కి సంతాపం ప్రకటించారు.

వెంకటాచలంలో

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళల కార్యక్రమం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు, రిజిస్ట్రార్ డా. కె. సునీత, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి డా. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించారు.

-ఉద్యోగాలకి ఎంపికైన వారితో అధికారులు

జాబ్ మేళాలో 31మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కందుకూరు : మున్సిపాలిటీలోని ఉప్పు చెరువు రోడ్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఎపిఎస్ఎస్‌డిసి, నెల్లూరు ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. మస్తానయ్య మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో పలు కార్పొరేట్ కంపెనీలు పాల్గొన్నాయి.ఈ జాబ్ మేళా లో 76 మంది నిరుద్యోగులు పాల్గొనగా 31 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారని తెలిపారు.ఉద్యోగాలు సాధించిన యువతకు ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా అధికారి అబ్దుల్ ఖయూం శుభాకాంక్షలు తెలిపారు.కంపెనీలు వారీగా ఉద్యో గాలు పొందిన వారి సంఖ్య ఇండోసోలార్ ప్రయివేటు లిమిటెడ్‌కి 15మంది, అమరరాజా బ్యాటరీస్‌కి ఐదుగురు, ప్యానాసోనిక్ లైఫ్ సోలియూషన్‌కి 11మంది ఎంపికయ్యారని తెలిపారు.

ఆర్‌పిలు, సిఐలకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు: మున్సిపాలిటీలో మెప్మా పీడీ రాధమ్మ,ఐబి అంకయ్య , కాంతయ్య మెప్మా ఆఫీస్‌లో 100 రోజులు లఫ్లీ హుడ్ జాతర గురించి ఆర్పీలు,సిఒ లకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఇందులో బాగంగా పొదుపు సంఘాలు కి జరుగుతున్నా ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్లో కచ్చితమైన డేటా ఆన్‌లైన్‌లో పొందుపం చాలని పొరపాటు జరగకుండా చూడాలన్నారు.మహిళలు సుక్ష్మ వ్యాపారాలు చేయాలన్నారు.కందుకూరుకు వచ్చిన మెప్మా పీడీ రాధ కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ప్రారంబిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ఆదిత్య స్పైస్ ఇండస్ట్రీ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణానికి చెందిన కొంజేటి రవికుమార్, కొంజేటి అనిల్ కుమార్ ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఆదిత్య స్పైస్ ఇండస్ట్రీస్ ను శుక్రవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ప్రారంభించారు.కందుకూరు సమీప ంలో ఇండస్ట్రీస్ నిర్మించారు.ముందుగా ఆహ్వాని తులు రవికుమార్ అనిల్ కుమార్ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావుకి ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ మొదటినుంచి సౌమ్యులుగా పేరు ఉన్న రవికుమార్, అనిల్ కుమార్ ప్రారంభించిన ఆదిత్య స్పైస్ ఇండస్ట్రీస్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మీరు చేస్తున్న నూతన వ్యాపారం బాగా అభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు. ఇటువంటి ఇండస్ట్రీస్ రావడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధికి దోహదప డుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

30నుంచి అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు: ఈ నెల 30నుంచి జనవరి 9వ తేదీ వరకు పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించ నున్నట్లు ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు (ఏపిఎస్ఎల్ఆర్‌బి) ఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు, బోర్డు వారు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు ఫిజికల్ మేజర్మెంట్ పరీక్ష(పిఎంటి), ఫిజికల్ ఎఫిషయన్స్ పరీక్షలను(పిఈటి) పోలీస్ పెరేడ్ గ్రౌండ్ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాకు చెందిన 4690 మంది అభ్యర్థులలో 3,855 మంది పురుషులు, 835 మంది స్త్రీలు హాజరు కానున్నట్లు తెలిపారు. పకడ్బందీగా శారీరిక దారుఢ్య పరీక్షలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు సంసిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశామ న్నారు. అభ్యర్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు బయోమెట్రిక్ అథెంటికేషన్ , ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు(1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్), వెరిఫికేషన్ - 2 (స్పెషల్ బెన్ఫిట్స్ , లోకల్ స్టేటస్), రిజల్ట్ కౌంటర్ వరకు అంచెలంచెలుగా సమగ్రంగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకున్నామన్నారు. అభ్యర్థుల ఎంపికలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు, దేహ దారుఢ్య పరీక్షల నిర్వహించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు, వైద్యపరమైన అంశాలలో పటిష్టమై నటు వంటి చర్యలు తీసుకున్నట్లు, అంబులెన్స్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలు వచ్చే అభ్యర్థులు తమతో పాటుగా 10, ఇంటర్, డిగ్రీ ఒరిజినల్ మార్క్స్ లిస్టు, డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికెట్,లేటెస్టు కులధృవీకరణ పత్రం, కమ్యూనిటీ సర్టిఫికెట్, బిసి అభ్యర్థులు క్రిమిలేయర్ సర్టిఫికెట్, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీసర్టిఫికెట్స్ , ఒరిజినల్ ఎన్‌సిసి,ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సర్టిఫికెట్స్, ఎ,బి,సి సర్టిఫికెట్స్, సర్వీస్ సర్టిఫికెట్స్ ఒరిజినల్, అటెస్టడ్ జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా వెంటతెచ్చుకోవాలన్నారు. అదే విధంగా ఒరిజినల్ ట్రైబ్ సర్టిఫికెట్, ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్, పోలీసు ఎగ్జిక్యూటివ్, చిల్డ్రన్ ఆఫ్ పోలీసు పర్సనల్,స్టేజి-1, 2 దరఖాస్తులు తీసుకొచ్చువా లన్నారు.ఒరిజినల్ సర్టిఫికెట్ లు సమర్పించని యెడల వారి అభ్యర్థిత్వం తిరస్కరించ బడుతుం దన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరగు అభ్యర్థులు వారి వివరాలు వెరిఫికేషన్ సమయంలో అధికారులకు తెలియజే యాలన్నారు. కాల్ లెటర్ లో తెలిపిన తేదీ, సమయానికి అభ్యర్థులు హాజరు కావాలి. నిర్ణీత సమయానికి అభ్యర్థి హాజరు కాని యెడల అభ్యర్థులను అనుమతి లేదన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి కృష్ణకాంత్

చీఫ్ విజిలెన్స్ అధికారిని కలిసిన ఎస్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు: ఏపీ ఎస్పీడిసిఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్ధన నాయుడును విద్యుత్ భవన్ లో ఎస్ఐ విజయన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవలే ఎస్‌పిడిసిఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.జనార్ధన నాయుడు శుక్రవారం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యుత్ చౌర్యం అరికట్టేందుకు విస్తతంగా తనిఖీలు చేయాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ ఆకురాతి అశోక్, గోకర్ణం మునీంద్ర, ఎస్.ఐ. పుల్లారెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ఐ

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్ ఓ.సి ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ 2025, క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం నగరంలోని సి.పి.ఆర్. కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాట్ల శ్రీధరవర్మ, రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఈ కార్యమ్రంలో రాష్ట్ర నలుమూలల నుంచి ఓ.సి. విద్యుత్ ఉద్యోగులు, రాష్ట్ర స్థాయి, కంపెనీ స్థాయి, జిల్లా స్థాయి సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కావలి డాక్టర్‌లకు అవార్డులు

ప్రజాశక్తి-కావలి
జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 99వ వార్షిక అవార్డుల ప్రదాన ఉత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరుగగా, కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్లు కె.సుబ్బారావు, శివప్రసాద్, వి.గోపిక్రిష్ణలు జాతీయ ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ అశోకన్, సెక్రటరీ డాక్టర్ అనీల్ కుమార్, జె.నాయక్‌ల చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. కావలిలో అత్యధిక రక్తం ప్యాకెట్లు 1274 ఒక్కరోజులో సేకరించినందుకు గానూ ఈ అవార్డులు అందుకున్నారు. ఐఎంఎ కావలి చిన్నబ్రాంచ్ అయినప్పటికీ ఉత్తమ ప్రదర్శన, సేవా భావాలున్నాయని, ప్రత్యేకంగా రక్తదాన శిబిరం అత్యుత్తమం అని వారు కొనియాడారు. ఐఎంఎ కావలి తరపున ప్రెసిడెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ వి.గోపి, ట్రెజరర్ డాక్టర్ పామూరు శివ ప్రసాద్ అవార్డులు అందుకున్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : ఎక్కడైనా జాబ్‌మేళా నిర్వహిస్తే నిరుద్యోగ యువతీ యువకులు దానిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. మండలంలోని పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్లో ఉన్న వైకెఆర్అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలో ముత్తూట్ ఫైనాన్స్, టీసీఎల్, రిలయన్స్ రీటైల్ లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి మంచి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈ ఇంటర్వ్యూలకు 41 మంది హాజరు కాగా 17 మందికి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డిఎల్‌డిఒ అబ్దుల్ ఖయ్యూం ఎంపికైన వారిని ప్రత్యేకంగా అభినందించారు.

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : కావలి పి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు హాస్పిటల్‌లో భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి బాధాతప్తమనసుతో ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ వృద్ధాప్య సంబంధిత, అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, కె.మల్లికార్జున రెడ్డి, రత్నం, ఉదయ్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ప్రగతికి మెట్లు వేసిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని, ప్రధానిగా ఎన్నో విప్లవాత్మక చట్టాలను తీసుకొచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కోయాడారు. అనంతరం మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు అని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు కాకర్ల సురేష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని ఇస్కపల్లి, గొల్లపల్లి, యర్రంరెడ్డిపల్లి, పెద్దిరెడ్డిపల్లి, తూర్పు రొంపిదొడ్ల గ్రామాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారుగా 550 ఎకరాల్లో కోత దశలో ఉన్న మినుము పంట గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పైరుపైనే మొలకెత్తే అవకాశం ఉందని, మరొక వర్షం పడితే పైరు పూర్తిగా దెబ్బతింటుందని తెలిపారు. గ్రామాలలో కోత దశలో ఉన్న మినుము పంటను పరిశీలించామని పరిశీలన చేసి పంట నష్ట నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మారంనేని రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి -ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మండల మహిమలూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్ ఆధ్వర్యంలో మేలైన యాజమాన్య పద్ధతుల దిశగా పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎడిఎ వి.దేవసేనమ్మ రైతులు వరిసాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడంతో పాటు సాగు ఖర్చులు తగ్గించుకునే దిశగా అవగాహన కల్పించేందుకు మహిమలూరులో జిఎపి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పంట సాగులో రైతులు వేపనూనె, వాడటంతో పాటు పురుగు, తెగులు ఉధతిని బట్టి సస్యరక్షణ మందులు పిచికారి చేసుకోవాల్సిందిగా వివరించారు. గ్రామ సర్పంచ్ పి.చంద్రశేఖర్, ఎంపిఇఒ షేక్ ఖాజానవాజ్, విఎఎ కీర్తన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని చౌటభీమవరం, పందిపాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని టి.రజిని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరిలో ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్య రక్షణలో భాగంగా వేప నూనె, ట్రైకో కార్డులు, లింగార్షక బుట్టలు, సుడోమోనాస్ ఫ్లొరి సెన్స్, అజిటో బాక్టర్, వంటి జీవన ఎరువులను వినియోగించాలన్నారు. చౌటభీమవరం గ్రామ సర్పంచ్ మాదాల లక్ష్మీనరసయ్య, ఎఇఒ కె.చిరంజీవి, విఎఎలు జి.మోహన్ కృష్ణ, బి.ప్రసాద్, ఎ.దేవకుమార్, రైతులు పాల్గొన్నారు.

రెండోరోజూ 'జాతీయ సేవా పథకం'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని జగదేవి పేట గ్రామంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు జాతీయ సేవా పథకం 2వ రోజు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సేవ్ నో టు ప్లాస్టిక్ అనే ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర కళాశాల ఉపాధ్యాయురాలు డాక్టర్ వి.శైలజ మాట్లాడుతూ అరటి పంట వేసుకునే రైతులు వైరస్ తెగులు సోకని ఆరోగ్యమైన తోటల నుండి మూడు మసాలా వయస్సు కలిగి, రెండు లేదా మూడు కోతలు పడిన సూది పిలకలు మాత్రమే ఎన్నుకోవాలని, పిలకలను నాటే ముందు 1శాతం కార్బెండజిమ్ 50శాతం ద్రావణంతో 5 నిమిషాలు శుద్ధి చేసిన తరువాతనే వాటిని నాటుకోవాలని వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వరి పంట రైతులు జీవన ఎరువులు వాడుకొని రసాయన ఎరువుల మోతాదు 25శాతం తగ్గించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల మనుషులకే కాకుండా జంతువులకు, పర్యావరణానికి కూడా హానికరమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శైలజ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఈ-కెవైసి పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు చెందిన సభ్యుల ఈ-కెవైసి వెంటనే పూర్తి చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని మహిమలూరు సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 31వ తేదీన ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, కాబట్టి గ్రామాలలో అందరికీ ఈ విషయమై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా 30వ తేదీన బ్యాంకుల నుండి సంబంధిత నగదు విత్ డ్రా చేసి అందుబాటులో ఉంచుకోవలసినదిగా తెలిపారు. గ్రామాలలో హౌస్ హోల్డ్స్‌కు మ్యాపు కాకుండా ఉన్న చిన్నపిల్లలు, ఇతరులను వెంటనే గుర్తించి మ్యాపింగ్ చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎస్‌సి కులగణన సర్వేపూర్తిచేసిన జాబితాను ఎంపీడీవో పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల 'వైసిపి పోరుబాట'

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారంటూ ప్రజలు, మీడియా అడిగితే చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి హామీలు అమలు చేస్తారని చెప్పారని, అయితే సంపద సృష్టి అంటే ప్రజలపై భారం మోపడమేనా అని ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు పట్టణంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద కూటమి ప్రభుత్వం ప్రజలపై కరెంటు ఛార్జీల బాదుడుపై వైసిపి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీ పట్టణంలోని మెయిన్‌బజార్ మీదుగా బిఎస్ఆర్ సెంటర్, సోమశిల రోడ్డు సెంటర్ల మీదుగా విద్యుత్ శాఖ కార్యాలయం వరకు సాగింది. విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట నాయకులు, కార్యకర్తలతో విద్యుత్ ఛార్జీల బాధుడుపై నిరసన తెలిపిన అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచబోనని హామీలు ఇచ్చిన చంద్రబాబునాయుడు అవసరమైతే ఛార్జీలు తగ్గిస్తా అంటూ బూటకపు హామీలు గుప్పించారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను తుంగలో తొక్కి ఆరు నెలలు తిరక్కుండానే జనంపై ఛార్జీల పిడుగు మోపారన్నారు. ప్రజల తరపున విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నవంబర్‌లో రూ.6,072.86 కోట్లు, డిసెంబర్‌లో రూ.9412.50 కోట్లు కలిపి మొత్తం రూ.15,485.36 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. ఇదే కొనసాగితే రూ.లక్ష కోట్ల భారం ప్రజలపై పడనుందన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కి ప్రజలకు చుక్కలు చూపుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని, చదువుకునే విద్యార్థుల దగ్గర నుండి అన్నదాతల వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలతో ప్రజలంతా తమ ఇంటికి నగదు వస్తుందని భావించారని, అయితే ప్రజల వద్ద నుంచే తీసుకునే విధంగా ఆరు నెలల్లోనే ప్రభుత్వ పనితీరు జరిగిందన్నారు. ప్రజల పక్షాన వైసిపి ప్రతి నిత్యం అండగా నిలబడేందుకు తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎప్పుడూ ముందుంటామన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య, మండల కన్వీనర్లు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పులగం శంకర్ రెడ్డి, బొర్రా సుబ్బిరెడ్డి, పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, మాజీ ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, జెడ్‌పిటిసిలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, పీర్ల పార్థసారధి, పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఎంపిపిలు పెయ్యల సంపూర్ణమ్మ, బోయళ్ల పద్మజారెడ్డి, తూమాటి విజయభాస్కర్ రెడ్డి, గంగవరపు శ్రీనివాసులు నాయుడు, కంటాబత్తిన రఘునాధరెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్లు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, సానా వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, బట్టెడ్డి జనార్ధన్ రెడ్డి, పులిమి రమేష్ రెడ్డి, ఆంద్రా సుబ్బారెడ్డి, జమీర్ బాషా, తోడేటి అశోక్, కోటిరెడ్డి, సర్పంచ్‌లు కమతం శోభ, మానికల చందన్‌కుమార్, హరికృష్ణ, వెంకటేశ్వర్లురెడ్డి, మణి, శ్రీనివాసులునాయుడు, నాగేంద్ర, జమ్రు తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాలతో కూటమి ప్రభుత్వం కరెంటు ఛార్జీల బాదుడే బాదుడుపై "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట" నిరసన కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జీ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ఎపి ఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేసి, విజ్ఞాపన పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలకు నిరసనగా బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. మొదటగా పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడినుండి స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌కు భారీ ర్యాలీ చేపట్టి విద్యుత్ శాఖ ఎడికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక మండలంలోని పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని వైసిపి మండల కన్వీనర్ పందిల్లపల్లి సుబ్బారెడ్డి, వారి సతీమణి జెడ్‌పిటిసి రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జెసిఎస్ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు, గ్రామగ్రామాన ఉన్న జెసిఎస్ కన్వీనర్లు ఇంకొక వైపు కలసికట్టుగా మేకపాటి విక్రమ్‌తో నడిచి ర్యాలీలో అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పేటలోని కోఆప్షన్ సభ్యులు సందాని భాషా, కావలి ఎడవల్లి నాయకులు శ్రీనివాసులు నాయుడు, ముప్పూరి రమణయ్య, జమ్మవరం నాయకులు ఎం.వెంకట రమణయ్య, గుడిపాడు ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, పేట నాయకులు ముజీబ్, జకీర్, కొల్లా వెంకటేశ్వర్లు, అనుముసముద్రం నాయకులు షానవాజ్, షౌకత్ అలీ, శీనారెడ్డి, గడ్డం శ్రీనివాసులు, శ్రీకొలను నాయకులు కోటిరెడ్డి, ఎఎస్‌పేట మండల అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి, హసనాపురం నాయకులు ప్రభాకర్ రెడ్డి, చిరమన భాస్కర్ రెడ్డి, దోబగుంట ఎంపిడిఒ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంపుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిరసన ర్యాలీ నిర్వహించారు. మొదటిగా ట్యాంకు బండి సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వద్దకు చేరుకుని ధర్నా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేసి పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమంటూ పెద్ద ఎత్తున ప్రచారంతో కూటమి నాయకులు ప్రజలకు అలివి గానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99శాతం పూర్తి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎడిఇకి మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ ఆలీ అహ్మద్, మండల కన్వీనర్ గానుగుంటపల్లి ఓబుల్‌రెడ్డి, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని, నాయకులు అక్కి భాస్కర్ రెడ్డి, ఖిల్జీ సలీం, చింతంరెడ్డి సుబ్బారెడ్డి, అల్లు రాజు రాజారెడ్డి, ఎపి ఎంఆర్‌పిఎస్ నల్లిపోగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి
ఉదయగిరి మండల సర్వసభ్య సాధారణ సమావేశం శనివారం ఉదయం 10:30కు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు మూలే పద్మజ వినయ్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో హాజరై సమస్యలపై జరిగే ముఖాభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, పారిశుద్ధ్యం అంటు వాధ్యులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, అంతర్గత రోడ్ల కనెక్షన్, రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖ, జలవనరుల శాఖపై సమీక్ష ఉంటుందని అనంతరం అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలపై సమీక్ష జరుగుతుందన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని కాకొల్లువారిపల్లె ప్రాథమిక పాఠశాలలో సంధిరెడ్డి మాలకొండ్రాయుడు 18వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిఎంహెచ్ఒ డాక్టర్ మాశిలామణి, గండిపాలెం ప్రాజెక్ట్ ఛైర్మన్ వెంకటసుబ్బయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సంధిరెడ్డి మాలకొండ్రాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులు, అనారోగ్యవంతులకు పదివేల చొప్పున మొత్తం లక్ష పదివేల నగదును అందజేశారు. వారు మాట్లాడుతూ మాలకొండ్రాయుడు అకాల మృతి జీర్ణించుకోలేని స్నేహితులు ట్రస్టును నెలకొల్పి నిధిని ఏర్పాటు చేసుకొని ప్రతి ఏటా సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుండటం ఎంతో అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ కుంకు నాగేశ్వరరావు, కార్యదర్శి గొడుగులూరి రామకృష్ణ, నిర్వాహకులు రాయవరపు కొండలరావు, కాకొల్లు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యటిస్తున్న జనసేన నాయకులు

దారి చూపండి సారూ..

ప్రజాశక్తి-కలిగిరి
మండలంలోని కందులవారిపాలెం హరిజనవాడకు సరైన దారి చూపండి సారూ అని కాలనీవాసులు వేడుకుంటున్నారు. అక్కడ సరైన మార్గం లేక వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో భాగంగా జనసేన నాయకులు గ్రామంలోని పరిస్థితులను పరిశీలించారు. కలిగిరి మండల జనసేన అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు నూనె మల్లికార్జున మాట్లాడుతూ గ్రామంలోని పరిస్థితులను ఎంఎల్ఎకు వివరించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనే ఈ రహదారిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. జిల్లాలో కూడా జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర జనసేన నాయకులు సుందర్ రామిరెడ్డి, తన వంతు సహాయం చేస్తానని జనసేన మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయనవెంట జనసేన నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు సుభద్ర

సకాలంలో రేషన్ ఇవ్వాలి

ప్రజాశక్తి -ఉదయగిరి
మండలంలోని చౌక దుకాణాల డీలర్లు సకాలంలో రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీడీలు సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్ణీత వేళల్లో కార్డుదారులకు అందుబాటులో ఉండి సరుకులు అందించాలన్నారు. అలసత్వం వహిస్తే అట్టివారి చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డీటీ షాజియా, ఆస్ఐ సురేంద్ర, డీలర్లు పాల్గొన్నారు.

ఖాదర్‌బాషా సేవలు మరువలేనివి

- సంస్మరణ సభలో పలువురు వక్తలు

మాట్లాడుతున్న ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్

ప్రజాశక్తి కోవూరు : సిపిఎం సీనియర్ నాయకులు షేక్.ఖాదర్ బాషా మృతి సిపిఎంకు తీరని లోటు అని పలువురు వక్తలు అన్నారు. స్థానిక సీతాపోలయ్య భవనంలో శుక్రవారం ఖాదర్‌బాషా సంస్మరణ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్‌కె.బాబు అధ్యక్షత వహించారు. అనంతరం ఖాదర్‌బాషా చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఖాదర్‌బాషా సిఐటియు అధ్యక్షునిగా, భవన నిర్మాణ సంఘంలో పని చేశారన్నారు. ఆయన ఎల్లప్పుడు పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసేవారని కొనియాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘంలో కూడా కీలకపాత్ర పోషించి ఆ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే నష్టపరిహారం ఇప్పించడంలో విశేషంగా కృషి చేసేవారన్నారు. జెవివి ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్స్, వేసవి విజ్ఞాన తరగతులు, మజ్జిగ చలివేంద్రాల ఏర్పాటు కరోనా సమయంలో పేదలకు ఆహార పొట్లాల పంపిణీ విషయంలో ఆయన చురుగ్గా పాల్గొన్నార న్నారు. తాను చనిపోతే నా దేహంపై ఎర్రజెండా కప్పి కమ్యూనిస్టుగా సాగనంపాలనే చివరి కోర్కెను ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో జరపడం ఖాదర్ బాషాకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఖాదర్‌బాషా ముక్కుసాటిగా వెళ్లేవారని, పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, అల్లాడి గోపాల్, గండవరపు శేషయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, ఐద్వా నాయకురాలు జక్కా శేషమ్మ, మండల కార్యదర్శి గండవరపు బుజ్జయ్య, గండవరపు శ్రీనివాసులు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్, చాన్‌బాషా, ఖాజావలీ, బట్టా పెద్దబ్బయ్య, విజయ్‌కుమార్, సురేష్, మారుబోయిన సుబ్బారావు, అఫ్రోజ్, రమేష్, కాలేషా, కోవూరు చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ ఎరువులు సీజ్

ప్రజాశక్తి-దగదర్తి
మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో లైసెన్సు లేకుండా విక్రయిస్తున్న నకిలీ ఆర్గానిక్ ఎరువులను మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీం పట్టుకొని వాహనాన్ని సీజ్ చేశారు. వీటి విలువ సుమారు రూ.2లక్షల2వేల విలువ గల ఆర్గానిక్ ఎరువులు ఉండొచ్చన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా నవభారత్ కంపని చెందిన లారీలలో ఎరువులను తీసుకొచ్చి రైతులకు విక్రయాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నకిలీ ఎరువులను వాడినందువల్ల పంట పొలాలు దెబ్బ తినడమే గాక భూసారం తగ్గిపోతుందని తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సందర్భంలో ఒకటికి నాలుగు సార్లు ఎరువులను పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు.

ఎరువులను సీజ్ చేస్తున్న అధికారులు

అంతేగాక ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తదుపరి విచ్చరణకు ఐపిసి 420, ఇసి సెక్షన్ 6(ఎ) ప్రకారం కేసు నమోదు చేసి వాహనాన్ని పోలీస్ స్టేషన్ క తరలించామన్నారు. ఆయనవెంట విఎఎ సూర్య, తదితరులు పాల్గొన్నారు.

అడుగు వేయాలంటే హడల్..

- బెంబేలెత్తుతున్న స్థానికులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

బురదలోనే మొక్కలు నాటుతున్న వైనం

మండలంలోని జాతీయ రహదారి నుంచి కాకొల్లువారిపల్లె బిసి, ఎస్‌సి కాలనీలు, హుస్సేన్ నగర్ మీదుగా రామాపురం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. చినుకు పడితే చిత్తడే అనే సందర్భంగా బురదమయమై దయనీయ స్థితిలో ఉంది. ఈ రోడ్డును తారురోడ్డుగా వేయాలని ఎన్నికల సమయంలో ప్రతి నాయకుడికి వినతిలు సమర్పించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. రెండు రోజులుగా పడుతున్న కొద్దిపాటి వర్షానికి రోడ్డుపై వర్షపు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతూ అడుగు తీసి అడుగు వేయాలంటే హడలిపోతున్నారు. శుక్రవారం స్థానికులు ఆ బురదలో వరినాట్లు నాటి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఆ రోడ్డుకు మోక్షం కలిగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నూతన దంపతులతో మాజీ ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు పట్టణ వైసిపి నాయకులు చిల్లూరు వెంకటేశ్వర్లు కుమారుడు వెంకటేష్ రాకేష్ సంతోషలక్ష్మిలకు ఇటీవల వివాహం కావడంతో ఆ దంపతులను ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం పట్టణ వైసిపి నాయకులతో వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. ఆయనవెంట మాజీ జెడ్‌పిటిసి చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి తదితరులున్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

మాట్లాడుతున్న తహశీల్దారు వై.నాగరాజు

ప్రజాశక్తి-దుత్తలూరు
మండల పరిధిలోని ఏరుకొల్లు గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ వై.నాగరాజు మాట్లాడుతూ నిర్వహించిన భూ రీసర్వే సదస్సులో రైతులు, గ్రామస్తులు పాల్గొని పొలాలకు సంబంధించి అర్జీలు అందజేశారన్నారు. అలాగే వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం 28న బోడవారిపల్లి రైతు భరోసా కేంద్రంలో భూ రీసర్వే సదస్సు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని సింగనపల్లి, కదిరినేనిపల్లి గ్రామ సచివాలయాల్లో శుక్రవారం తహశీల్దార్ కె.అనీల్‌కుమార్ గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ప్రజలు భూసమస్యలైన కంప్యూటర్ అడంగల్‌లో, పట్టాదార్ పాస్ పుస్తకాలు, రేషన్ కార్డుల్లో పేర్లు మార్పు, నమోదు కోసం అర్హులైన వారు కొత్త రేషన్ కార్డులు, పింఛన్ల, గృహనిర్మాణలకు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సర్వేయర్ సుదర్శన్ రెడ్డి, ఆయా గ్రామాల, టిడిపి నాయకులు రేవూరు సుధాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు :



రెవెన్యూ సదస్సులను విడవలూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదాస్ నిర్వహించారు. గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సులో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమం లో గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని కోవురుపల్లి సచివాలయంలో శుక్రవారం తహశీల్దారు ఎం.సురేష్‌బాబు అధ్యక్షతన రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రైతుల భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి సత్వరమే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి, నాటకరాని శీనయ్య, నాటకరాని రంగయ్య, నాటకరాని భాస్కర్, గ్రామస్తులు చంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల రైతులు రెవెన్యూ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సుల్లో వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. మండలంలోని లేగుంటపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, పంచాయతీ కార్యదర్శి సలీమ్, గ్రామ సర్వేయర్లు ఉన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని పడమర గోగులపల్లి పంచాయతీలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సును నిర్వహించారు. రైతులు సమస్యల పరిష్కారానికి అర్జీలను గ్రామ సర్పంచ్ తిరుమల ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు అందించారు. మండల సర్వేయర్ అశోక్, ఆర్ఐ ప్రదీప్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండలంలోని అనుముసముద్రంపేట పంచాయతీ మజారా గ్రామమైన గండువారిపల్లి గ్రామ పరిధిలోని ఖాదర్ నగర్‌లో శుక్రవారం శ్రీ హజ్రత్ సయ్యద్ ఖాదర్‌వలీ బాబా 37వ గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాజా ఖాదర్ వలీ బాబా మాట్లాడుతూ గంధ మహోత్సవానికి శిష్యులైన విశాఖపట్నం, జంగాలగూడెం, విజయనగరం, కసుమూరు తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చినట్లు తెలియజేశారు. గంధ మహోత్సవం మొదటగా ఊరేగింపుగా తీసుకుని తర్వాత స్వామివారికి సమర్పించి తదనంతరం భక్తులకు పంచిపెట్టారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పకీరులు చేసిన విన్యాసాలు చాలా అద్భుతంగా కొనసాగినది.